

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

టి యు డబ్ల్యు జే (ఐ జె యు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి






మంగళవారం 14-4-2026 పేజీలు : 7




మెదక్, ఏప్రిల్ 13 :

భానుడు భగ్గు మంటున్నాడు. ఉదయం తొమ్మిదింటి నుంచే సూరీడు సుర్రుమంటున్నాడు. మధ్యాహ్నం ఎండ తీవ్రత పెరుగుతుంది. రహదారులు జన సంచారం లేక బోసిపోతున్నాయి. సాయంత్రం వరకు ఎండ వేడిమి తగ్గడం లేదు. జిల్లాలో ఐదురోజులుగా జిల్లాలో భానుడి ప్రతాపానికి జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండల తీవ్రతకు తోడు ఉక్కపోత, వడగాలులతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. బయట అడుగు పెట్టాలంటేనే జంకుతున్నారు. అంతే కాకుండా ఉష్ణోగ్రతకు వన్యప్రాణులు అల్లాడి పోతున్నాయి. మూడు రోజులు గా జిల్లాలో 40 నుంచి 41.5 డిగ్రీల సెల్సియస్‌తో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డీ హైడ్రేషన్‌కు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరో కొన్ని రోజులు ఇలాగే ఉంటుందని అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నాలుగు రోజులుగా భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా ఎండ ప్రతాపం చూపుతున్నది. వేడిగాలులతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇంట్లో ఉన్న సామగ్రి సైతం ఎండ వేడికి భగ్గుమంటోంది. భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

## రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

## సింగూర్ ప్రాజెక్టు డ్యామ్ సేఫ్టీ పనులను పరిశీలించారు

**- డ్యామ్ సేఫ్టీ పై ఇరిగేషన్ అధికారులు చేపట్టుతున్న పనుల ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:

వచ్చే 50 ఏళ్లు సింగూరు ప్రాజెక్టు డ్యాం నిలిచేలా (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల మేరకు) నిర్మాణ పనులను చేపట్టాలనిమంత్రిఇరిగేషన్అధికారులను ఆదేశించారు.సింగూరు ప్రాజెక్టు డ్యాం బ్యూటిఫీకేషన్ పై చర్చించారు.సింగూర్ ప్రాజెక్టు సిలారపు రాజనర్సింహ కాలువ (ప్రధాన కాలువ) లైనింగ్ వర్క్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగూర్ ప్రాజెక్టులో ఉన్న ఐలాండ్అభివృద్ధిపైటూరిజం అధికారులతో చర్చించారు.ఐలాండ్ అభివృద్ధి, బోటింగ్, పార్కులు, గార్డెన్ బ్యూటిఫికేషన్, కాటేజిల నిర్మాణం, రెస్టారెంట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లపై ఇరిగేషన్, టూరిజం అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.పనుల వేగవంతం పై అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు.త్వరలో సింగూర్ డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధి పై ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పెద్దారెడ్డి పేట లిఫ్ట్ ఇరిగేషన్ వర్క్స్ పై సమీక్ష నిర్వహించారు.ఆందోల్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ తో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడం పై సమీక్ష నిర్వహించారు.అనంతరం, ఆందోల్ నియోజకవర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.సింగూరు ప్రాజెక్టు వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు.గురుకుల పాఠశాల విద్యార్థులతో ఇంట్రాక్షన్ అయ్యారు.విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ కల్పన కు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## రైతుల కష్టాలు గాలికొదిలేసి.. గాలి మోటార్లలో ముఖ్యమంత్రి, మంత్రుల విహారాలు

-పండిన ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనాల్సిందే.. సదాశివపేట కొనుగోలు కేంద్రంలో మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్

-ఎన్నికల ముందు ఇచ్చిన బోనస్ హామీ పూర్తిగా బోగస్.. నేడు కనీస మద్దతు ధరకూ దిక్కులేదు

-వెంటనే కేంద్రాలు తెరిచి.. సన్నవడ్లకు గత యాసంగితో పాటు, ఈ యాసంగి బోనస్ కూడా చెల్లించాలి

మిగతా 4లో...

# పేటలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**మద్యం తాగి వాహనాలు నడపరాదు సిఐ రేణుక రెడ్డి**

**రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సివిల్ సప్లై డిఎం జగదీష్**




పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్ అల్లాదుర్ సిఐ రేణుక రెడ్డి సూచించారు. సోమవారం నాడు పేట రైతు వేదికలో రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాదారులకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కారులో ప్రయాణించే వాళ్లు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని వేగంగా వాహనాలను నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తల్లిదండ్రులు మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇవ్వకూడదని మొబైల్ ఫోన్లు మాట్లాడుకుంటూ బండి నడపడం వలన అనేక ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు. ఇటువంటి నిర్లక్ష్య చర్యల వలన ప్రాణ నష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం పట్టణంలోని రోడ్డుపై ఏర్పడిన గుంతలను అధికారులు మరమ్మత్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ జంగం రేణుక, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, ఎంఈఓ శేఖర్ ,రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశం ,ఈవో వెంకట రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎస్ఐ శంకర్**




**అల్లాదుర్గం ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై శంకర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన 99డేస్ లో భాగంగా మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో సోమవారం సర్పంచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. సర్పంచ్ తో సహా పదిమంది సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద పోలీస్ సిబ్బంది, స్పెషలాఫీసర్లతో వాట్సప్ కాల్ ద్వారా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పొరపాటు వల్ల ప్రమాదాలు జరిగి జీవితాలు చిన్న భిన్నం అవుతాయని పేర్కొన్నారు. టీవీ స్క్రీన్ ద్వారా రోడ్డు యాక్సిడెంట్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో గల రోడ్డు గుంతలను గ్రామపంచాయతీ సిబ్బంది సాయంతో గుంతలు పూడ్చారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్టు కొమ్మలను ప్రజాపాలనలో భాగంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**రాయికోడ్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగాపూర్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులు, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొని తమ అనుభవాలను గ్రామ ప్రజలతో పంచుకున్నారు. ప్రమాదాల వల్ల ఎదురైన కష్టాలు, నష్టాలను వివరించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. వారి మాటలు గ్రామస్తులను ఆలోచింపజేసి, రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేశాయి.సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్ట్ వినియోగం లేకపోవడమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.

# బీటెక్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన లావణ్యకు ఘన సన్మానం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 13:** విడుదలైన బీటెక్ ఫలితాల్లో మనూర్ మండలం రాణపూర్ గ్రామానికి చెందిన లావణ్య ఫస్ట్ ర్యాంక్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి సోమవారం లావణ్య మరియు ఆమె భర్త దుమ్మ రాజు దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన లావణ్య సాధించిన విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, అశోక్ రావు, బంధువులు, స్నేహితులు పాల్గొని లావణ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-ఎస్సై పోచయ్య**



**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 13):**రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రేగోడు ఎస్సై పోచయ్య సూచించారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండలం లోని అన్ని గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రేగోడ్ లో సోమవారం రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నియమ నిబంధ నలు పాటిస్తూ ద్విచక్ర వాహనాలు దారులు హెల్మెట్ విధిగా ధరించాలని, ఫోర్ వీల్ కారున్నరపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు సమయపాలన పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు.ఇతర వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వీన్ చోటు మియా, ఉప సర్పంచ్ దుద్దాల ధనలక్ష్మి మల్లికార్జున్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా ,ఎంపి ఫాజిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిదిరే కృష్ణ, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ ,వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు వి ఓ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు

**- సర్పంచ్ రాము యాదవ్**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై సుభాష్ గౌడ్**



**మనోహరాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ):** మండలంలోని ప్రజా పాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజా పాలన లో భాగంగా ఊరూరా గ్రామసభలు నిర్వహించారు. సోమవారం, ఆ రైవ్ ఆ లైవ్ కార్యక్రమంలో రోడ్డు భద్రతల దృశ్యం గ్రామసభలో గ్రామ సర్పంచ్ రాము యాదవ్ అధ్యక్షతన ఎస్సై సుభాష్ గౌడ్ తో పాటు గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఎస్సై సుభాష్ గౌడ్, మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ముఖ్యంగా హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు తప్పకుండా నియమాలు పాటించాలని ఎస్సై సుభాష్ గౌడ్, ప్రజా పాలన ఆ రై వ్ ఆ లై వ్ లో భాగంగా గ్రామసభలో తెలిపారు.

# అంగన్వాడీ టీచర్లకు డిజిటల్ సపోర్ట్

**-మున్సిపల్ చైర్పర్సన్ చేతుల మీదుగా మొబైల్ ఫోన్ల పంపిణీ**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 13:**తూప్రాన్ మున్సిపల్ పరిధిలో అంగన్వాడీ వ్యవస్థను మరింత ఆధునికంగా మార్చే దిశగా కీలక అడుగులు. బాలింతలు, చిన్నారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడానికి ప్రభుత్వం అందించిన నూతన మొబైల్ ఫోన్లను మున్సిపల్ చైర్పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ అంగన్వాడీ టీచర్లకు అందజేశారు.ఈ సందర్భంగా డిజిటల్ విధానంతో సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా అందించవచ్చని ఆమె తెలిపారు. గ్రామీణ స్థాయిలోనే టెక్నాలజీ వినియోగం పెరగడం ద్వారా అంగన్వాడీ సేవలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ వసుమతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రతి విఫలం విజయానికి పునాది

**-- డాక్టర్ దిగ్గే బాబు**




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 13:**ప్రతి విఫలం విజయానికి పునాది అని గుర్తుంచుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జీవితంలో విజయానికి పరీక్షల ఫలితాలు మాత్రమే ప్రమాణం కాదని, ఒకసారి విఫలమయ్యామని జీవితమే ముగిసిపోయిందని భావించడం తప్పని అన్నారు. పట్టుదల, కృషి ఉంటే మళ్లీ ప్రయత్నించి మంచి ఫలితాలు సాధించడం సాధ్యమేనని తెలిపారు. ఇటీవల పరీక్షల ఫలితాల నేపథ్యంలో కొంతమంది విద్యార్థులు నిరాశకు గురై తప్పు ఆలోచనలు చేస్తున్నట్లు గమనిస్తున్నామని, అలాంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ధైర్యం చెప్పి మానసికంగా బలంగా నిలబెట్టాలని కోరారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## డాక్టర్‌గా మారి గ్రామీణ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

**- ఆమేన తబస్సుం**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 13:**భవిష్యత్తులో డాక్టర్‌గా మారి గ్రామీణ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని సెకండ్ ఇయర్ బైపీసీ విభాగంలో 1000లో 994 మార్కులు సాధించిన ఆమేన తబస్సుం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణఖేడ్ పట్టణంలోని టి.జి.ఎం.ఆర్.జే.సీ బాలికల కళాశాలలో చదువుతున్న ఆమేన తబస్సుం, బైపీసీ సెకండ్ ఇయర్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచింది. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలానికి చెందినఆమేన తబస్సుం పదో తరగతిలో పదికి పది జీపీఏ సాధించగా, ఇంటర్ మొదటి సంవత్సరంలో 440లో 437 మార్కులు, తాజాగా విడుదలైన ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000లో 994 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. తన విజయానికి తల్లిదండ్రులు ఇంతియాజ్ బేగ్, ఆయెష బేగం ఇచ్చిన ప్రోత్సాహం, అలాగే కాలేజీ ప్రిన్సిపాల్ డి. మంజుల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని ఆమె పేర్కొన్నారు.తమ కుమార్తె సాధించిన ఈ విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ మార్పు దిశగా 2కే రన్

**మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల అశోక్ కుమార్**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 13:**మెదక్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 14న, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సమానత్వ సందేశాన్ని విస్తరించేందుకు 2 కిలోమీటర్ల రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల అశోక్ కుమార్ వెల్లడించారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ రన్‌లో యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను స్మరించుకుంటూ, కులవివక్షకు చెక్ పెట్టే దిశగా ఈ కార్యక్రమం ఒక అడుగు అవుతుందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, సర్గాల నర్సింలు, సర్గాల శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో జోరుగా 'ప్రజా పాలన' 13వ వార్డులో సమస్యల వెల్లువ



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మార్గదర్శకత్వంలో,ప్రజలసమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. 13వ వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. వార్డులోని ప్రజల నుండి సుమారు 100కు పైగా దరఖాస్తులను కౌన్సిలర్ స్వయంగా స్వీకరించారు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలు, ఇతర వ్యక్తిగత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కౌన్సిలర్ హామీ ఇచ్చారు.?ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.పారదర్శకమైన పరిపాలన అందించడమే లక్ష్యమని, వార్డు అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే కాకుండా, వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజుగౌడ్ స్పష్టం చేశారు.

## ఘనంగా వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభం

**. సందడి చేసిన హీరోయిన్ నిధి అగర్వాల్**





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర షాపింగ్ మాల్ ను మాజీ మంత్రి హరీష్ రావు, హీరోయిన్ నిధి అగర్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, హీరోయిన్ నిధి అగర్వాల్ జ్యోతి ప్రజ్వల చేసి సందడి చేశారు. హీరోయిన్ నిధి అగర్వాల్ నీ చూడడానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాండోప తండాలుగా శ్రీ వెంకటేశ్వర షాపింగ్ మాల్ వద్దకు చేరుకొని హీరోయిన్ నిధి అగర్వాల్ చేసిన సందడిని ప్రజలు చూసి కేరింతలు పెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సదాశివపేట పట్టణంలో నూతనంగా షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర షాపింగ్ మాల్ 5వ బ్రాంచ్ ను సదాశివపేటలో ఏర్పాటు చేయడం చాలా శుభ సూచకమని, ఈ అవకాశాన్ని సదాశివపేట పట్టణ ప్రజలు, చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు, బట్టలు ఇక్కడ లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర షాపింగ్ మాల్ కుటుంబ సభ్యులు నీల వెంకటేశం బ్రదర్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచే బడి బాట

**-బడి బాటతో విద్యలో కొత్త చైతన్యం--ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 13:**
వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఉపాధ్యాయులు మెల్లూరు, పెద్దాపూర్, శంశిరెడ్డి పల్లి, చర్లపల్లి తాండ గ్రామాలను సందర్శించి అక్కడి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సదుపాయాల గురించి వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. రాబోయే విద్యా సంవత్సరంలో సీఎం కిట్, ఉదయం అల్పాహారం, పాలు, రాగి జావా వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. జూన్ నుంచి పాఠ్యాంశాల బోధన ప్రారంభమై, పదవ తరగతి విద్యార్థులకు ఆగస్టు నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, నరసింహారెడ్డి, సునీతతో పాటు మెల్లూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయురాలు జ్యోతి, అలాగే శంశిరెడ్డి పల్లి తాండ, చర్లపల్లి తాండలకు చెందిన రాధిక ప్రియదర్శిని, ప్రశాంతి దేవి మరియు స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలు గాలికొదిలేసి.. గాలి మోటార్లలో ముఖ్యమంత్రి, మంత్రుల విహారాలు

-పండిన ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనాల్సిందే.. సదాశివపేట కొనుగోలు కేంద్రంలో మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్

-కోటా సాకుతో శనగలు, మక్కలు, జొన్నల కొనుగోళ్లు నిలిపివేసి.. రైతులను నిలువునా ముంచుతున్నారు

-ఎన్నికల ముందు ఇచ్చిన బోనస్ హామీ పూర్తిగా బోగస్.. నేడు కనీస మద్దతు ధరకూ దిక్కులేదు

-వెంటనే కేంద్రాలు తెరిచి.. సన్నవడ్లకు గత యాసంగితో పాటు, ఈ యాసంగి బోనస్ కూడా చెల్లించాలి

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సంగారెడ్డి నియోజకవర్గం, సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కోటా అయిపోయిందంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. హరీశ్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. **ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ:** ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని మా దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీసీఎంఎస్ సెంటర్ కు రావడం జరిగింది. రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోంది. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదు. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వం. ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి తక్కువ.. ఢిల్లీకి ఎక్కువ అన్నట్లుగా తయారయ్యారు. గాలి మోటార్లలో తిరుగుతూ కేరళ, ఢిల్లీ పర్యటనల్లో ఉన్న బిజీలో వారికి రైతుల కష్టాలు పట్టడం లేదు. భూమి మీద తిరుగుడు తక్కువైపోయి గాలి మోటార్ల తిరుగుడు ఎక్కువైపోయింది. సదాశివపేటలో కొత్తగా శనగలు కొనకపోగా, ఇప్పటికే కొన్న శనగలను కూడా బిల్లులు కావడం లేదని బస్తాలు ఖాళీ చేసి రైతులకే వెనక్కి ఇచ్చేస్తున్నారు. వారం రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నామని మొగులయ్య లాంటి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. మార్కెటింగ్ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ మంత్రి, ముఖ్యమంత్రి ఎక్కడికి పోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 60 వేల క్వింటాళ్ల శనగలు రైతుల దగ్గర ఉన్నాయి. వెంటనే రూ. 5870 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి. లేదంటే రైతులు బయట అమ్ముకుని క్వింటాల్ కు రూ. 1000 చొప్పున, ఎకరానికి పది వేల రూపాయలు నష్టపోతారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో మక్కజొన్న పండితే,



సగం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదు. సంచులు లేవని, టోకెన్లు ఆపేశారని చెబుతున్నారు. మద్దతు ధర రూ. 2400 ఉంటే రూ. 1600-1700 కే అమ్ముకుని రైతులు మోసపోతున్నారు. జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయమే తీసుకోలేదు. ఆరుగాలం కష్టపడ్డ రైతులు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకకు వెళ్లి సగం ధరకే జొన్నలు అమ్ముకునే దుస్థితి వచ్చింది. వడ్లు కూడా రోడ్ల మీదనే ఉన్నాయి. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ లో ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్.. ఇప్పుడు బోనస్ ఎగ్గొట్టి ఆ మాటను బోగస్ చేసింది. మక్కలు, కందులు, శనగలు, జొన్నలకు బోనస్ ఇవ్వడం లేదు. కనీసం సన్న వడ్లకైనా ఈ యాసంగిలో బోనస్ ఇస్తారా లేదా స్పష్టం చేయాలి. గత యాసంగి బోనస్ వెంటనే విడుదల చేయాలి. ముఖ్యమంత్రి ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి రైతుల కష్టాల మీద రివ్యూ చేయాలి. భూములు, కాంట్రాక్టులు, కమిషన్ల మీద రివ్యూలు చేస్తారు తప్ప గరీబ్ రైతుల కోసం మీకు సమయం దొరకదా కొనుగోళ్లు ఆగిపోయాయన్న కనీస సమాచారం మీ ఇంటెలిజెన్స్ మీకు చెప్పడం లేదా ఇక్కడ మల్లేషం అనే రైతు చెబుతున్నాడు.. రోజుకు కేవలం 10 గంటల కరెంటే ఇస్తున్నారని. పొద్దున ఎనిమిదింటికి కరెంటు వస్తోందని రైతులు వాపోతున్నారు. కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి. కోటా పేరుతో ఆగిపోయిన శనగల కొనుగోలును వెంటనే తిరిగి మొదలుపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

# శివ్వంపేటలో రోడ్డు భద్రతపై అవగాహన గ్రామసభ

- ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఎస్సై మధుకర్ రెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 13:

శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖకు చెందిన ఎస్సై మధుకర్ రెడ్డి పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. ప్రజలందరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని గ్రామసభలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి గంగళ రమేష్, మండల వైద్యాధికారి సాయిసౌమ్య పాల్గొన్నారు. అదనంగా వార్డు సభ్యులు కావ్యయ్యగారి మల్లేశ్వరి




నర్సింలు, కొవ్వూరి యాదగిరి, కొడకంచి గణేష్ గౌడ్, షేర్పల్లి నరేష్, రెడ్డిపల్లి స్వరూప అశోక్, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, పెద్దకోళ్ల విక్రం, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి వెంకటేష్, బానపురం చిలకమ్మ శంకర్, ముయ్యడి సింహం, అంగన్వాడీ సిబ్బంది ముద్దగాళ్ల నవీన, వైద్య సిబ్బంది రేణుక, వెలుగు కార్యాలయ అధికారి కుంట సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, బాసంపల్లి రామా గౌడ్, అరిగే ముత్యాలు, పత్రాల త్రినేష్ గౌడ్, కాముని నగేష్, అలీ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

- రోడ్డు భద్రతపై గ్రామస్థులతో ప్రతిజ్ఞ

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 13: శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పథకం కింద సర్వానకుంటలో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాని గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో, ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ ముదిరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి రాజు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ (ఐకెపి) నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ ముదిరాజ్, వార్డు సభ్యులు ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, ఇందూరి మంజుల, రాజు, బజారి శ్రీనివాస్ రెడ్డి, బోలా మహేష్, ఇందూరి సువర్ణ, చిట్టబోయిన దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇంకా బజారి లక్ష్మారెడ్డి, బజారి యాదవ రెడ్డి, పెంజర్ల మహేష్ యాదవ్, ఉప్పునూతల నర్సా గౌడ్, ఉప్పునూతల యాదగౌడ్, బోలా పాపయ్య, చాకలి భూషణం, బోలా శంకర్, ఎరుకల శంకరయ్య, మంద కిష్టయ్య, మంగలి పెంటయ్యతో పాటు గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# దంతాన్‌పల్లి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన -- గ్రామస్థులతో ప్రతిజ్ఞ

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 13: శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు, జాగ్రత్తలు వివరించి, ప్రతి ఒక్కరూ వాటిని తప్పనిసరిగా పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రత్యేక అధికారి ధన్ సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యుగేందర్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్ జలజా, గ్రామ వీవోఏ గజేంద్రుల లత, శివ్వంపేట వైద్యులు, అధికారులు హాజరయ్యారు. గ్రామస్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సెక్రటేరియట్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన మెదక్ జిల్లా నేతలు

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 13:

సోమవారం నాడు సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కార్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని వారి ఛాంబర్‌లో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి తో కలిసి శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని, శివ్వంపేట మండలంలోని పలు సమస్యలను వారికి వివరించారు.



## పదవ తరగతి పరీక్షల ముగింపు సందర్భంగా గురుపీఠంలో ప్రత్యేక పూజలు

### - విద్యార్థినులకు ఆశీర్వాదాలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 13:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో పదవ తరగతి పరీక్షల చివరి రో జు సందర్భంగా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కస్తూరిబా గాంధీ విద్యార్థినీలు, గురుదేవుల ఆశీర్వాదాలు పొందారు.పరీక్షల్లో కష్టపడి చదివి రాస్తున్న విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ప్రార్థిస్తూ,గురుదేవుల దీవెనలు కోరుకున్నారు.ఈ సందర్భంగా గురుపీఠం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన పూజలు విద్యార్థినులకు ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెదగోని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, గురుదేవుల ఆశీర్వాదాలు వారికి విజయాన్ని అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ట్రస్టు సభ్యులు కూడా విద్యార్థినులకు శు భాకాంక్షలుతెలియజేశారు.పరీక్షలఅనంతరంవిద్యార్థినులుభవిష్యత్తులో ఉన్నతస్థాయికిఎదగాలని,సమాజానికి ఉపయోగపడేలా తమ విద్యను వినియోగించుకోవాలనిఈకార్యక్రమంలోపాల్గొన్నవారు ఆకాంక్షించారు.

## వేగం కన్నా.. ప్రాణమే మిన్నా

### - కౌడిపల్లిలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి

### - ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ






**కౌడిపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు విధిగా పాటించాలి.. వేగం కన్నా ప్రాణమే మిన్న అని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. **రోడ్డు ప్రమాదాలు.. కుటుంబాలకు తీరని వ్యధ:** ముఖ్యఅతిథిగా హాజరైన సుహాసిని రెడ్డి మాట్లాడుతూ.. యువత అతివేగంతో తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. చిన్న చిన్న తప్పిదాలే జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయన్నారు. అనంతరం ఎస్సై అమర్ మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు ప్రయాణానికి ముందు వాహనాలను తనిఖీ చేసుకోవాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పించేందుకు గ్రామంలోని అన్ని వర్గాలతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరితో భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, పంచాయతీరాజ్ ఏఈ మారుతి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాజమణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, కారోబార్ ఎల్లం, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గారి జీవిత చరిత్ర

### అంబేద్కర్ దళిత యువరత్న అవార్డు గ్రహీత, మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు, కర్రె రమేష్



**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 14 :** కర్రె రమేష్ మాదిగ మాట్లాడుతూ...లి ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల జయంతి ఉత్సవాలు డాక్టర్,, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర.డాక్టర్,, బాబా సాహెబ్ గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ (దీ= ాూఎఎవసఝతీ). భారత దేశంలో అణగారిన వర్గాల, ఆర్థిక , సామాజిక సాధికారికత కోసం తన జీవితం అంతా చివరి వరకు పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ (జశీఅర్‌ఱ్‌బ్‌ఱశీఅ) రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లయర్, బౌద్ధుడు, తత్వవేత్త, మానవ శాస్త్ర అధ్యయన కర్త, చరిత్ర కారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్తికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త, ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురాయి తను పేదరికాన్ని ఏదురుకొంటూ స్వయం కృషి , స్వయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించే స్థాయికి చేరుకున్నారు.తన జీవితాంతం అణగారిన వర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికరికతకు డా ,, బాబా సాహెబ్ అంబేద్కర్ పాటుపడ్డారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ లు అలాగే , ప్రపంచ ప్రఖ్యాత విద్య సంస్థల్లో న్యాయ,రాజకీయ, శాస్త్ర ల్లో పరిశోధనలు చేశారు.విద్యాభ్యాసం తర్వాత ఆర్థిక వేత్తగా, ప్రొఫెసర్ గా, న్యాయవాదిగా, అనేకమైన పాలు పాత్రలు పోషించారు. ఆ తరువాత జాతీయోద్యమంలోకి వారు వచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దళిత రాజకీయ హక్కులు , సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టాన్ యంగ్ కమిటీకి డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయింది.డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన డా,, బాబా సాహెబ్ అంబేద్కర్,,, బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పురించిన సమరశంఖం నెటికీకూడ నీప్పుకానికలగా జ్వలిస్తూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడయన. కుల, మత, రహిత ఆధునిక భారతావనికి కోసం అంబేద్కర్ తన జీవిత కాలం పోరాటం చేశారు. దళితుల నాటి సమాజంలో ఉన్న వివక్షను పారాద్రోలాడానికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. డా,, బిఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని అంబవాడేలో రాంజీ బీమాబాయి దంపతులకు జన్మించారు. తండ్రి నాటి బ్రిటిష్ భారతీయుల సైన్యంలో "సుబేదర్ గా" పని చేశారు. అంబేద్కర్ గారి చిన్నతనం నుంచి అంటరానితననికి బదితుడయ్యారు. మెహర్ కులానికి చెందిన ఆయన్ని అప్పట్లో తరగతి గది బయట కుర్చోపేట్టేవారు. అగ్రవర్ణాల ఆధిపత్య పోరుని తట్టుకొని 1900 ప్రభుత్వ పాఠశాలలో చేరి అప్పటి నుంచే హేళనలు , హావమనలపై తిరగబడ్డాడు. ఈ వివక్షలన్నిటిని ఎదురుకొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాస్ అయ్యారు.బి.ఏ (దీ.ాూ) ఉత్తీర్ణులైన అంబేద్కర్...ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి విద్య సంస్థల నుంచి పీజీ, పి హెచ్ డి , న్యాయ శాస్త్రంలో , పి హెచ్ డి చదువులు పూర్తి చేశారు. విదేశాలలో ఎకనామిక్స్ డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు డా,, బాబా సాహెబ్ అంబేద్కర్.భారత్ కు తిరిగి వచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపైన దృష్టి పెట్టారు. ఈ సమస్యలను ఏదురించాలంటే విద్య ఒక్కటే మార్గమని భావించారు. తనలా అంటరానితనన్ని ఎవ్వరు ఎదుర్కొరదని చిన్ననాటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు.

# పారిశ్రామిక వ్యర్థాలతో విషతుల్యమైన అయ్యమ్మ చెరువు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీరియస్



**రామచంద్రపురం ఏప్రిల్ 13: ప్రజాజ్యోతి:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక ప్రాంతంలోని అయ్యమ్మ చెరువు కాలుష్య కోరల్లో చిక్కుకుంది. సమీపంలోని పరిశ్రమల నుంచి విడుదలవుతున్న రసాయన వ్యర్థాల వల్ల చెరువు నీరు పూర్తిగా కలుషితమై విషతుల్యంగా మారుతోంది. ఈ పరిస్థితిని సమీక్షించేందుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ నాయకులు మరియుఅధికారులతోకలిసి చెరువును సందర్శించారు.చెరువును సందర్శించిన ఎమ్మెల్యే, నీటి రంగు మారిపోవడం మరియు దుర్వాసన వస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయాల్లో రసాయన వ్యర్థాలను నేరుగా చెరువులోకి వదులుతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ మండలి (ాజదీ) అధికారులు చెరువులోని నీటి శాంపిల్స్‌ను సేకరించారు. ఈ నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు, నివేదిక ఆధారంగా బాధ్యులైన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.నీటి కాలుష్యంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పీసీబీ మరియు నీటి పారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.చెరువును కలుషితం చేస్తున్న పరిశ్రమలను గుర్తించి, వాటికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.భవిష్యత్తులో వ్యర్థాలు చెరువులోకి చేరకుండా కఠిన నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే సదరు పరిశ్రమలను మూసివేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.నిరంతర కాలుష్య సమస్య జిన్నారం మరియు గడ్డపోతారం ప్రాంతాల్లో పారిశ్రామిక కాలుష్యం ఒక దీర్ఘకాలిక సమస్యగా మారింది. గతంలో కూడా ఇక్కడి చెరువుల్లో రసాయన వ్యర్థాల కారణంగా వేలాది చేపలు మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నాయి. స్థానిక మత్స్యకారులు మరియు రైతులు ఈ కాలుష్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు పర్యావరణ కార్యకర్తలు పాల్గొని కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో కల్హేర్ మండలానికి చెందిన బాలికలు..అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటిన అమ్మాయిలు

**కల్హేర్. 13.,ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ పట్టణానికి చెందిన ఆణిముత్యాలు.. ఆమేనా. తబస్సుమ్. 994/1000.. మార్కులను సాధించింది... ప్రజా జ్యోతి ప్రతినిధి ఆమెను తబస్సు పలకరించగా నీట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి డాక్టర్ అవ్వాలని కోరిక ఉందని తెలపడం జరిగింది.అలాగే రెండో అమ్మాయి ఫారహీన్ ఫాతిమా 1000 మార్కుల గాను 957. సాధించడం జరిగింది. ఫారహీన్ ఫాతిమా మాట్లాడుతూ నేను అమ్మమ్మ దగ్గర ఉండి చదువుకోవడం జరిగింది నా చిన్నతనంలోనే మా నాన్న దూరం అవడం వలన. నేను మా తల్లీ దగ్గరనే పెరుగడం తల్లి పడ్డ కష్టాలకు మంచి ఫలితాలు ఇవ్వాలని.కష్టపడి చదివాను. ఇంజనీరింగ్ చదవడం నా కోరిక. మంచి ప్రావిణ్య సాధించి దేశ సేవ చేయాలని ఉన్నదని తెలపడం జరిగింది. ఈ ఇద్దరమ్మాయిలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకులం కళాశాలలో చదువుకున్న విద్యార్థినులు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు







తెలుపుతూ వారి తల్లిదండ్రులను మరి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ కళాశాలలో చదివి మంచి విద్యను సాధించడం సాధ్యమవుతుందని ఈ ఇద్దరు విద్యార్థినిలు నిరూపించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ఫలితాలు సాధించడానికి ఇది మంచి నిదర్శనం.ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించగలరని విద్యార్థిని తల్లి తండ్రులు తెలియచేస్తున్నారు.. మా యొక్క పిల్లలు మంచి మార్కులు సాధించడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఆక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

**కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్;**

సంగారెడ్డి జిల్లా లో నూతనంగా ఏర్పడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో గురించి ఆరా తీశారు. టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి , ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో చాలా సంవత్సరాలుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో , మండలాల్లో అర్హులు చాలామంది ఉన్నారని చెప్పారు.వీరందరికీ కూడా సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తే బాగుంటుందని వివరించారు. జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో , ఉర్దూ , ఇంగ్లీష్ పత్రికలలో అనేకమంది నిత్యం వార్తలు రాస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో స్థానికంగా కూడా కొత్త పత్రికలను ఏర్పాటు చేశారని చెప్పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్తలు ప్రసారం అవుతున్నాయని అన్నారు. వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరఫున లభించే గుర్తింపు కార్డుగా అక్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేశారు ?ఇంకా ఎంత మంది దరఖాస్తు చేసే అవకాశం ఉన్నది ?అని అడిగారు. జర్నలిజం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పేర్లను ప్రతిపాదిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియన్ తరపున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ లకు బండారు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. డిపిఆర్ఓ విజయలక్ష్మి తో పాటు సభ్యులుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీధర్, వై ప్రభాకర్, జి ప్రభాకర్, ఆరిఫ్, అక్రముద్దీన్,మురారి, సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత హుగ్గెలిలో అరైవ్ - అలైవ్ కార్యక్రమం




**జహీరాబాద్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సోమవారం జహీరాబాద్ మండలం లోని హుగ్గెలి గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అరైవ్-అలైవ్ అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జహీరాబాద్ టౌన్ సీఐ శివలింగం, రూరల్ ఎస్ఐ కాశీనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు ప్రజలు పాటించాల్సిన ముఖ్య నియమాలను వివరించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించా లన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఇది డ్రైవర్‌కే కాక ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకర మన్నారు. అనంతరం రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని, ప్రమాద రహిత గ్రామం కోసం కృషి చేస్తామని అధికారుల సమక్షంలో హుగ్గెలి గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లోకి రాని ఆర్టీసీ బస్సులు రోడ్డు మీద పరుగులు తీస్తున్న ప్రయాణికులు

**రాయికోడ్ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు రాకుండా మెయిన్ రోడ్ పై కొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంతో వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ వద్ద బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు, బస్సులు లోపలికి రాకపోవడంతో అవి వెళ్తున్న మెయిన్ రోడ్ వరకు పరుగులు తీస్తూ కనిపించిన దృశ్యం ఇది. ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతోప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తుందని ప్రయాణికులు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామాల నుంచి వచ్చే ప్రజలు బస్టాండ్ వేచి చూడగా రాకపోవడంతో హడావుడిగా రోడ్డుపైకి పరుగులు తీసి ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.ప్రయాణికుల ప్రకారం, ఈ పరిస్థితి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు రోడ్డుపైకి వెళ్లి బస్సులు ఎక్కడం చాలా కష్టంగా మారిందని చెప్పారు. అలాగే బస్టాండ్ పరిసరాల్లోని చిన్న వ్యాపారులు కూడా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అన్ని ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా బస్టాండ్‌లోకి రావాలని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జీవిత చరిత్ర, అనుభవాలు, దేశ సేవ, రాజ్యాంగ రచన. దళితుల దేశ జన ఉద్ధారకుడు





కల్చర్. 13.ఏప్రిల్. ప్రజా జ్యోతి

డా. భీమరావ్ రామ్జీ అంబేద్కర్ (బాబాసాహెబ్ అంబేద్కర్‌గా పిలవబడే) 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మహూ గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుండే కుల వివక్షకు గురైన ఆయన, ఎలాంటి అడ్డంకులు ఎదుర్కొని ఎల్.ఎల్.బి., డి.ఎస్సి., బార్-అట్-లా వంటి ఉన్నత డిగ్రీలు సాధించారు. కొలంబియా మరియు లండన్ విశ్వవిద్యాలయాల్లో చదువుతూ ఆర్థిక శాస్త్రం, న్యాయం, రాజకీయ శాస్త్రాల్లో నైపుణ్యం పొందారు. భారతదేశంలో మొట్టమొదటి దళిత న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారు ?

ఆయన అనుభవాలు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలతో నిండి ఉన్నాయి. 1927లో మహాడ్ సత్యాగ్రహంతో దళితులకు బహిష్కరించబడిన పెళ్ళి మైదానం, చౌదర్ ట్యాంక్‌లో పానీయ హక్కు కోసం పోరాడారు. 1930లో కాలా రామ్ టెంపుల్ ఎంట్రీ సత్యాగ్రహం, 1932 పూణా ఒప్పందంతో దళితులకు ప్రత్యేక రాయబారుల హక్కు సాధించారు. పొయ్ గౌడా ఆలయ ప్రవేశం, మర్యాదా కాంత్ హత్య కేసుల్లో న్యాయ పోరాటాలు ఆయన ధైర్యానికి, న్యాయానికి చిహ్నాలు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లలో భారతీయ ప్రాతినిధ్యం చేసి, దళిత హక్కులకు పోరాడారు ?.

దేశానికి చేసిన సేవలు అపారం. స్వాతంత్ర్య సమరయోధుడిగా, లేబర్ మెంబర్ ఆఫ్ వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గా కార్మిక హక్కులు, కనిష్ట వేతనాలు, వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ చట్టాలు రూపొందించారు. బౌద్ధ మతానికి మారి (1956) లక్షలాది మంది దళితులకు మార్గదర్శకులయ్యారు. భారతీయ బంధు-పరివార్ పార్టీ, షెడ్యూల్డ్ కాస్టెస్ ఫెడరేషన్ స్థాపించి దళిత ఉద్యమాన్ని బలపరిచారు. ఆయన గ్రంథాలు "అన్నిహిలేషన్ ఆఫ్ కాస్ట్", "బుద్ధా యాన్డ్ హిస్ ధమ్మ" వంటివి సామాజిక సంస్కరణలకు మార్గదర్శకాలు ?.

రాజ్యాంగ నిర్మాణంలో డా. అంబేద్కర్ రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా కీలక పాత్ర పోషించారు. 26 నవంబర్ 1949న రాజ్యాంగాన్ని సమర్పించి, "సామాజిక ప్రజాస్వామ్యం" ఆధారంగా సమతుల్యత, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, భాతృత్వం వంటి సూత్రాలను పెట్టారు. అనుచ్ఛేదాలు 14, 15, 16, 17, 25-30లు దళితులు, వెనుకబాటు వర్గాలకు రక్షణ అందించాయి. ఫ్రీయమ్బులా స్వాతంత్ర్య, సమానత్వ, సంఘం ఆదర్శాలను ఆధారంగా చేసి, ప్రపంచంలోనే అతి పొడవైన రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన "రాజ్యాంగం రచనలో ప్రతి వాక్యానికి శ్రమ వహించాను" అని చెప్పారు ?.

డా. అంబేద్కర్ భారతదేశ సమాజాన్ని మార్చిన మహాపురుషుడు. ఆయన జీవితం పోరాటం, సేవ, సంస్కరణల స్ఫూర్తి.డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ప్రధాన ఉద్యమాలు దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన చారిత్రక పోరాటాలు. ఇవి కుల వివక్ష, అస్పృశ్యతకు వ్యతిరేకంగా ముఖ్యమైనవి ?.

1. మహాడ్ సత్యాగ్రహం (1927): చౌదర్ ట్యాంక్ (ఖానా బోర్)లో దళితులకు పానీయ హక్కు కోసం మొదటి పెద్ద ఉద్యమం. దళితులు నీళు తాగడానికి పోలీసులు అడ్డుకున్నప్పటికీ, ఆయన నాయకత్వంలో వేలాది మంది పాల్గొని సామాజిక మార్పుకు మార్గం సుగమం చేశారు ?.

2. కాలా రామ్ టెంపుల్ ఎంట్రీ సత్యాగ్రహం (1930): నాసిక్‌లోని కాలా రామ్ ఆలయంలోకి దళితుల ప్రవేశం కోసం మొదలైన ఉద్యమం. 1929-1935 మధ్య మూడు దశలుగా జరిగి, ఆలయ హక్కుల కోసం బహిరంగ పోరాటానికి చిహ్నంగా నిలిచింది ?.

3. పూణా ప్యాక్ట్ (1932): గాంధీ ఉపవాసం, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో జరిగిన ఒప్పందం. దళితులకు ప్రత్యేక రాయబారుల హక్కు బదులు షెడ్యూల్డ్ కాస్టెస్‌లకు మరిన్ని సీట్లు (71) సాధించారు. ఇది దళిత రాజకీయ ప్రాతినిధ్యానికి మైలురాయి.

ఎర్వాడ జైలు , పూనమ్ , 24 సెప్టెంబర్ 1932: తేజ్ బహదూర్ సపరు , బి .ఆర్ . అంబేద్కర్ , ఎం .ఆర్ . జయాకర్ , అండ్ ఖఅ ఉందింటిఫిడ్ మన శీఅ ది డే ది పూనమ్ పాక్ట్ వస్ సిగ్నెడ్ .

ఇతర ముఖ్య ఉద్యమాలు: బహిష్కృత్ హితకారిణి సభ (1924) స్థాపన, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కాస్టెస్ ఫెడరేషన్ (1936), ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, షెడ్యూల్డ్ కాస్టెస్ ఫెడరేషన్ ద్వారా దళిత ఐక్యత. ఈ ఉద్యమాలు భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు, అస్పృశ్యత నిషేధం వంటి సంస్కరణలకు బీజం వేశాయి ?.

అంబేద్కర్ ఉద్యమాలు సామాజిక న్యాయం, సమానత్వ సందేశాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేశాయి ?.

ఈ ఉద్యమాలు దళితుల గొంతుకను బలపరిచి, భారత సమాజంలో మార్పు తీసుకొచ్చాయికాలారామ్ ఆలయ ఉద్యమం ఫలితాలు

డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో 1930 మార్చి 2న నాసిక్‌లోని కాలారామ్ ఆలయంలో దళితుల ఆలయ ప్రవేశ హక్కు కోసం మొదలైన సత్యాగ్రహం 5 సంవత్సరాల పాటు (1930-1935) జరిగింది ?.

ప్రత్యక్ష ఫలితాలు:

ఆలయ ప్రవేశం: తక్షణమే ఆలయ ద్వారాలు తెరవలేదు. 1934లో ప్రభుత్వ అధికారుల సహాయంతో కొంతమంది దళితులు ప్రవేశించినప్పటికీ, పూర్తి అనుమతి 1936లో జరిగింది. చివరికి దళితులకు ఆలయ ప్రవేశం అందింది ?.

సబ్బరాయన్ టెంపుల్ ఎంట్రీ బిల్ (1933): ఇంపీరియల్ కౌన్సిల్‌లో చర్చకు వచ్చిన బిల్ తిరస్కరించబడింది, కానీ దేశవ్యాప్త చర్చకు దారి తీసింది ?.

పరోక్ష, దీర్ఘకాలిక ఫలితాలు (చాలా ముఖ్యం):

సామాజిక మార్పు: దళితుల్లో ఆత్మవిశ్వాసం, ఐక్యత పెరిగింది. కుల వివక్షకు వ్యతిరేకంగా భారతదేశంలో మొదటి పెద్ద అహింసాత్మక ఉద్యమంగా చరిత్రలో నిలిచింది ?.

రాజకీయ ప్రభావం: దళిత ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసి, పూణా ప్యాక్ట్ (1932), రాజ్యాంగంలో అనుచ్ఛేదం 17 (అస్పృశ్యత నిషేధం)కు బీజం వేసింది ?.

సాంస్కృతిక ప్రభావం: ఆలయంలో ఇప్పుడు అంబేద్కర్, సర్దార్ ఒదేకర్ విగ్రహాలు ఉన్నాయి. ప్రభుత్వం గోడలపై రాతి ఫలకాలు చెక్కించి ఉద్యమాన్ని గుర్తుచేస్తుంది ?.

ఈ ఉద్యమం విజయం కాకపోయినా, దళిత హక్కుల పోరాటానికి చిహ్నంగా మారింది. అంబేద్కర్ 1935లో దళితులు ఆలయాలకు బదులు విద్య, రాజకీయాలపై దృష్టి పెట్టాలని సూచించారు ?...డా. అంబేద్కర్ రాజ్యాంగం, లిఖితం మరియు సవరణలపై వ్యాసాలు/ప్రసంగాలు

డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు (1947-1949) శ్రమించి, 395 ఆర్టికల్స్‌తో ప్రపంచంలోనే అతి పొడవైన రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన "రాజ్యాంగం రచనలో ప్రతి పదానికి శ్రమ వహించాను" అని చెప్పారు. 7635 సూచనల్లో 2473 సవరణలు చేసి, సభ్యుల అభ్యంతరాలకు సమాధానాలు ఇచ్చారు ?.

ముఖ్య వ్యాసాలు/ప్రసంగాలు (రాజ్యాంగ సభలో):

ఆర్టికల్ 32పై (1948 డిసెంబర్ 9): "ఆర్టికల్ 32 రాజ్యాంగం హృదయం, ఆత్మ (హార్ట్ అండ్ సోల్ ). ఇది లేకుండా రాజ్యాంగం శూన్యం. ప్రాథమిక హక్కులు రక్షించడానికి సుప్రీమ్ కోర్టుకు పోయే హక్కు" అని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యాల (పిల్ ) పునాది ?.

రాజ్యాంగ సభ చివరి ప్రసంగం (1949 నవంబర్ 25): రాజ్యాంగం సమర్పణ సమయంలో: "మనం వైరుధ్యాలతో (ఎవతీశీ-ఘశీతీంప్తఱజా) నిండి జీవితాల్లోకి ప్రవేశిస్తున్నాం. రాజ్యాంగం మంచి ఉంటే చెడు పాలకులు రాకుండా పార్లమెంట్ రక్షిస్తుంది. మైనారిటీలు మెజారిటీ పాలన అంగీకరించారు, మెజారిటీలు వివక్ష చూపకూడదు. పొలిటికల్ డెమాక్రసీ సామాజిక, ఆర్థిక డెమాక్రసీగా మారాలి" అని హెచ్చరించారు ?.

రాజ్యాంగ పీఠికపై: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం ఆధారంగా "సామాజిక ప్రజాస్వామ్యం"ని ప్రతిపాదించారు. అస్పృశ్యత నిషేధం (ఆర్టికల్ 17), రిజర్వేషన్లు (14-16) దళితుల రక్షణకు ?.

రాజ్యాంగ సవరణలపై ఆయన దృక్పథం:

ఆయన జీవితకాలంలో మొదటి సవరణ (1951)కు మద్దతు ఇచ్చారు (ఆస్తి హక్కు పరిమితి). కానీ అధిక సవరణలు రాజ్యాంగ ఆధారాలను బలహీనపరుస్తాయని హెచ్చరించారు. రాజ్యాంగం "అడ్డుకట్ట కాదు, మార్గదర్శకం" అని చెప్పారు ?.

ఈ వ్యాసాలు/ప్రసంగాలు రాజ్యాంగ సభ రికార్డుల్లో (కన్స్టిట్యూయెంట్ అసెంబ్లీ డిబేట్స్ ) లభిస్తాయి. అంబేద్కర్ రాజ్యాంగాన్ని సామాజిక న్యాయం ఆధారంగా రూపొందించారు ?.ఆర్టికల్ 32 ప్రాముఖ్యత



భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 (రాజ్యాంగ పరిష్కారాల హక్కు - రైట్ శీ కన్స్టిట్యూషనల్ రెమెడీస్ ) అనేది పౌరుల ప్రాథమిక హక్కులను (పార్ట్ ×××) రక్షించడానికి కీలకమైనది. డా. బి.ఆర్. అంబేద్కర్ దీన్ని లి"రాజ్యాంగానికి హృదయం మరియు ఆత్మ" (హార్ట్ అండ్ సోల్ ఆఫ్ ది కన్స్టిట్యూషన్ )లిగా పేర్కొన్నారు. ఇది లేకుండా రాజ్యాంగం శూన్యమే అని ఆయన 1948 డిసెంబర్ 9న రాజ్యాంగ సభలో చెప్పారు ?.

ప్రధాన ప్రాముఖ్యతలు:

సుప్రీమ్ కోర్టుకు నేరుగా ఆశ్రయం: ప్రాథమిక హక్కులు (సమానత్వం, స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి) ఉల్లంఘన అయితే పౌరులు సుప్రీమ్ కోర్టును సంప్రదించవచ్చు. కోర్టు రిట్లు (హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్టియోరారీ, క్వో వారంటో) జారీ చేస్తుంది

మ్యాండేటరీ జ్యూరిస్డిక్షన్: సుప్రీమ్ కోర్టు ఈ కేసులను తిరస్కరించలేదు (బార్ చేయబడదు). ఇది ప్రజాస్వామ్యంలో చఇక్స్ ఎ బాలన్సెస్ ను నిర్ధారిస్తుంది ?.

పిల్ ల పునాది: పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్‌ల ద్వారా సామాన్యులు, సమూహాలు న్యాయం పొందుతారు. అర్నబ్ గోస్వామి కేసులో సుప్రీం కోర్టు దీని ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది ?.

అధికార దుర్వినియోగానికి అడ్డుకట్ట: ప్రభుత్వం, అధికారుల అబకార్యాలకు వ్యతిరేకంగా త్వరిత న్యాయం. రాజ్యాంగ మౌలిక అంశాలను (బేసిక్ స్ట్రక్చర్) రక్షిస్తుంది ?.

ఈ ఆర్టికల్ ద్వారా రాజ్యాంగం కేవలం కాగితం మీద మాత్రమే కాకుండా, ప్రజల హక్కుల రక్షకంగా మారింది. అంబేద్కర్ దృష్టిలో ఇది లేకపోతే ప్రాథమిక హక్కులు నిలుసిపోతాయి ?.దేశ దళితులకు కల్పించిన హక్కులు (భారత రాజ్యాంగంలో)

డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దళితులు (షెడ్యూల్డ్ కాస్టెస్) అణగారిన వర్గాలకు ప్రత్యేక రక్షణ, సమాన అవకాశాలు అందించింది. ఇవి ప్రాథమిక హక్కులు (పార్ట్ ×××), రాష్ట్ర విధాన నిర్దేశకాలు (ఖుతీ ×ప)లో భాగం ?.

ప్రధాన హక్కులు:

అస్పృశ్యత నిషేధం (ఆర్టికల్ 17): అస్పృశ్యత ఎవరినీ అనుమతించరు. దళితులపై కుల హింసలు శిక్షార్హం. ూజ/ూ (ప్రెవెన్షన్ ఆఫ్ అట్రోసిటీస్ ) ూష్, 1989 దీని అమలు ?.

సమానత్వం (ఆర్టికల్ 14-16): చట్టం ముందు సమానత్వం, ఉద్యోగాల్లో అవకాశం. దళితులకు 15% రిజర్వేషన్ (కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్య) ?.

వివక్ష నిషేధం (ఆర్టికల్ 15): మతం, జాతి, కులం ఆధారంగా దళితులకు విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక సౌకర్యాలు. ఆర్టికల్ 15(4) ద్వారా రిజర్వేషన్లు ?.

సామాజిక సంస్కరణలు (ఆర్టికల్ 46): దళితుల విద్య, ఆర్థిక పరిణామానికి ప్రత్యేక శ్రద్ధ. ూదీజలతో కలిపి జుఔ రిజర్వేషన్ (10%) ?.

రాజకీయ ప్రాతినిధ్యం (ఆర్టికల్ 330-342):

పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీల్లో 15% ూజ సీట్లు (రిజర్వ్డ్ కాన్స్టిట్యూన్సీలు). లోక్‌సభలో 84 సీట్లు, పంచాయతీల్లో 1/3 సీట్లు దళితులకు ?.

ఆర్టికల్ 32 ఎ 226: హక్కుల ఉల్లంఘనపై సుప్రీం/హైకోర్టుల్లో రిట్ పిటిషన్. ూూల ద్వారా దళిత హక్కుల రక్షణ (కాలారామ్, మహాడ్ ఉద్యమాల నుండి ప్రేరణ) ?.

అదనపు చట్టాలు:

ూజ/ూ ూష్ 1989: కుల హింసలకు వేగవంతమైన న్యాయం.

పోయే రూల్స్ 1995: దళిత భూముల రక్షణ.

10% జుఔ రిజర్వేషన్ (103వ సవరణ) దళిత ఆర్థిక ఎదుగుదలకు సహాయం.

ఈ హక్కులు అంబేద్కర్ పోరాటాలు (మహాడ్, పూణా ప్యాక్ట్) ఫలితాలు. అయితే అమలులో లోపాలు ఉన్నాయి, కానీ ఇవి దళితుల సామాజిక మార్పుకు పునాది ?.కర్ణాటకలో దళితుల భూహక్కుల స్థితి

కర్ణాటకలో దళితులు (ూజ) భూహక్కులు రాజ్యాంగ ఆర్టికల్ 46 (అణగారిన వర్గాల రక్షణ), ూజ/ూ (గ్రతీవజవత్అశీఅ శీట ూశీతీశీఙఱవం) ూష్ 1989 ప్రకారం రక్షించబడతాయి. కానీ అమలు బలహీనం, కుల హింసలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్యలు ఎక్కువ ?.

ప్రస్తుత స్థితి (2025-2026 డేటా):

భూస్వాధీనత తక్కువ: 2015-16 క?షి గణతి ప్రకారం దళితులు 2.5 ఎకరాల కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారు (సగటు 1.13 ఎకరాలు). రాష్ట్రంలో ూజలు మొత్తం వ్యవసాయ భూమి 12-15% మాత్రమే కలిగి ఉన్నారు. ప్రభుత్వ సహాయాలకు 2 ఎకరాలు కనిష్టం అవసరం కావడం వల్ల వంచితులు ?.

అర్జీలు తిరస్కరణలు: భూమి సమీకరణ సమితులు (ఖీశీతీఎ 53,54,57)లో దళిత అర్జీలు ుూ లోపాలతో వాజ్యుదుతున్నాయి. యాద్గిరి, సురపుర్‌లో వేలాది అర్జీలు వాజ్యు. 2025 జులైలో కర్ణాటక దళిత సంఘర్ష సమితి (అంబేద్కర్ వాద) ప్రతిభటనలు జరిగాయి ?.

భూకబ్జీన్, హింసలు: కొప్పల్ (సిద్దాపూర్), యలబుర్గాలో దళితులు కొనుగోలు చేసిన భూములపై బలితరులు (అధిక కులాలు) దాడులు, బిత్తనెత్తడం. 1989 చట్టం అమలు బలహీనం ?.

హాసన్, ఇతర జిల్లాలు: కారెకెరె కావలులో 47 దళిత కుటుంబాలు 60 సంవత్సరాలుగా సాగు చేస్తున్నా మూల మంజూరాతులు రద్దు చేయక, ప్రతిభటనలు (2026 ఫిబ్రవరి). అరణ్య హక్కుల చట్టం (ఖీూూ) కింద 16,000ం దళిత/ఆదివాసీ అర్జీలు తిరస్కరించబడ్డాయి ?.

స్మశాన భూముల సమస్యలు: తుమకూరులో దళితుల స్మశాన భూములపై వివాదాలు, ప్రభుత్వ భూముల్లో దహనానికి అవరోధాలు ?.

ప్రభుత్వ చర్యలు/సవాళ్లు:

చట్టాలు: ూఅఎశీవ 243ఇ (పంచాయతీల్లో ూజ రిజర్వేషన్), ఖూఅజ (ూజ/ూ ల్యాండ్ రక్షణ). కానీ అమలు 50% కంటే తక్కువ.

హోరాటాలు: 2025లో రాష్ట్రవ్యాప్త దళిత సంఘర్ష సమితి ప్రతిభటనలు భూమి-వసతి హక్కుల కోసం.

సమస్యలు: అధికారుల అవినీతి, కుల ఒత్తిడి, ుూ ూ/రికార్డుల లోపాలు. స్థితి మెరుగుపడుతున్నా, దళితులు భూహక్కుల్లో ఇంకా వెనుకబడి ఉన్నారు. అంబేద్కర్ ఆశయాల అమలుకు ఎక్కువ చర్యలు అవసరం ?.

ప్రతి భారతదేశ పౌరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాహెబ్ ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తే ప్రగతి పథంలో మొదటి స్థానంలో ఉంటుంది భారతదేశ ప్రత్యేక ప్రత్యేకించి అందరికీ సమాన హక్కులు సమభావం అందరం ఒక్కటే మనుషులంతా ఒక్కటే సమానత్వానికి పౌరసత్వానికి పూర్తి హక్కులు కల్పించిన పూర్తి దాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాహెబ్ ప్రతి ఒక్క ప్రతి యువకులకు ఆదర్శప్రాయుడు రాజ్యాంగ కర్త ను స్మరించుకోవడం మన కర్తవ్యం.